# చివరకు మిగిలేదేమిటి?

అమర్ గంటనుంచి లుస్‌స్టాప్ వద్ద నుంచున్నాడు. సిటీ బస్ ఎంతకీ రాదు. విసుగెత్తిపోతుంది. ఆలస్యమైన కొద్దీ జనం ఎక్కువవుతున్నారు. కానీ తగ్గటం లేదు. పోనీ స్టాప్ వద్ద ఎవరైనా అందమైన అమ్మాయి వుందంటే బాగుండును. పోనీ ఆమెనుచూస్తూ, అందాన్ని ఆస్వాదిస్తూ ఎంతసేపు నిలుచున్నా టైము తెలియదు. అక్కడున్నవారంతా మగవారు, ముసలి ఆడవాళ్ళు, మరీ బోరెక్కుతుంది.

రోడ్‌పై ఒక అందమైన యింపాలా స్పీడుగా పోతూంది. అందులో ఒక లేజువ్వని వుంది. ఆమె దృష్టి బస్‌స్టాప్ వద్ద నిలుచున్న అమర్‌పై పడింది. సడన్‌గా కారు ఆపటంతో కీచుమంటూ ఆగింది. ఇంపాలా కారు యింపుగా రివర్స్ గేర్‌లో వెనక్కువచ్చి ఆగింది. కిటికీలోనుండి అందమైన యువతి మొహం బయటకొచ్చింది. 'హలో! అమర్! కమాన్!' అంటూ డోర్ తెరిచింది. యువకుల కళ్ళన్నీ ఆమెపై పడుతూ అమీర్ అదృష్టానికి ఈర్ష్య చెందాయి.

అమర్ లోనికి చేరుకోగానే యింపాలా బయలుదేరింది. డ్రైవ్ చేస్తూనే ప్రశ్నించ సాగింది. 'ఏం అమర్! [illegible] నిక్కడ వున్నానని తెల్సికూడా మా యింటికి రాలేదు.,

'బాగుంది! యిక్కడ నువ్వుంటున్నావని తెల్సు కానీ అడ్రస్?'

'ఓ మైగాడ్! ఆ సంగతే మరిచాను. అన్నట్లు ఎప్పుడొచ్చావ్? ఏం చేస్తున్నావ్? ఎక్కడుంటున్నావ్?' ప్రశ్నలు మరిపించింది.

'నెలవుతుంది హైద్రాబాదువచ్చి సెక్రటరీయేట్‌లో టైపిస్టు, ఖైరతా లూదులో వుంటున్నాను.'

'జీతం?'

'రెండువందల ఏభై!'

'ఇంతేనా?'

'నువ్వు కట్టిన ఒక చీర ఖరీదే! మా నెలజీతం'

'ఎందుకు అమర్! నిన్ను నువ్వు కించ పరచుకుంటావే?'

'లేదు! మీ ధనవంతులమనస్సు, జుల్సా చెప్తున్నాను. మీరు మీ ఫ్యాషన్లకు ఖర్చుచేసే సొమ్ముతో కొన్ని మాలాంటి బీదకుటుంబాలు బ్రతుకుతా యంటున్నాను' అన్నాడు.

'నేనంటే నీ కెందుకంత కోపం?' అడిగింది ముంగురులు సవరించుకుంటూ.

'అదేం లేదు సుశీలా! నా మనస్సు విప్పాను అంతే, మరో వుద్దేశం లేదు.'

సుశీల మౌనంగా డ్రైవ్ చెయ్యసాగింది.

'ఎంతమంది పిల్లలు?' అడిగాడు అమర్.



అన్నపూర్ణావారి "జైజవాన్"లో పద్మనాభం - లిల్లీ

'ఏం అమర్! పిల్లల తల్లిగా కన్పిస్తున్నానా?' అంది చిరునవ్వుతో.

'లేదు! కానీ పిల్లల తల్లులు కూడా ఈ కాలంలో కన్నె పిల్లల్లాగే కన్పిస్తున్నారు. అందుకని...'

ఫకాలున నవ్వింది. పళ్లు ముత్యాల్లా మెరిశాయి. వాట్ ఎ కామెడీ!......అంటూ 'నో చిల్డ్రన్స్' అంది.

'వాట్?' ఆశ్చర్యంగా అన్నాడు 'ఫామిలీ ప్లానింగా?'

'ఏ ప్లానింగూ కాదు! మా వారు నన్ను తాకితేగా? పిల్లలు పుట్టేది......'

'అంటే...' అర్థంగాక అడిగాడు.

'ఇంటివద్ద చెప్తాలే' అంది బరువుగా నిట్టూరుస్తూ. కారు మరో పదినిముషాల్లో అందమైన అధునాతనమైన భవనం పోర్టికోలో ఆగింది. నౌకరొచ్చి డోర్ తెరిచాడు. అమర్ చెయ్యిపట్టుకుని సరాసరి తన గదిలోకి తీసుకొచ్చి సోఫాలో కూర్చోబెట్టింది. నౌకర్ని పిలిచి ఏవో చెప్తాయించింది. జస్ట్, ఎమినిట్!' అంటూ బాత్ రూంలోకి వెళ్ళింది లతవంచుకుని.

పది నిముషాల్లో స్నానంచేసి వచ్చింది. డ్రెస్ చేసుకుంది, వచ్చి సోఫాలో కూర్చుంది. ఇంతలో నౌకరు చిప్సూ, బిస్కెట్స్, కాఫీ ట్రేలో తీసుకొచ్చాడు. 'తీసుకో అమర్!' అంటూ తను తినసాగింది.

కొంత సేపటికి యిద్దరూ టిఫిన్ పూర్తిచేసారు.

సుశీల స్నానంచేసి వచ్చాక ఎంతో అందంగా వుంది, అజంతా శిల్పంలా మిలమిల మెరిసిపోసాగింది. అందమైన

రచన:

శ్రీ జి. యస్, కె. సాయిబాబా

ఫాలభాగంపై ముంగురులు అల్లరిచేస్తూ వింత అందాన్ని చేకూరుస్తున్నాయి. కళ్ళు, నక్షత్రాల్లా మిలమిల మెరిసిపోతున్నాయి. అధరాలు ఎర్రగా చూడ ముచ్చటగా వున్నాయి.


'నీకెంతమంది పిల్లలు?' ప్రశ్నించింది సుశీల.

'పెళ్ళయితేగా పిల్లలు?...'

'అంటే?...యింకా నన్ను మరచిపోలేదన్నమాట..' అంది బాధగా.

'నోనో!...అదేం కాదు. చేసుకోవాలని లేదు. చేసుకోలేదు. అంతే...'

'హు! ఎందుకు అమర్ అబద్ధమాడుతావే? నువ్వు నన్ను చిన్నప్పటినుండి ప్రేమించావ్; ఆరాధించావ్. నీ హృదయంలో అందమైన భవనం నిర్మించి దానికి నన్ను రాణిగా చేసావ్; దేవతగా పూజించావ్. కాని కానీ అందుకు నేను నీకు చేసిందేమిటి?...నువ్వు బీదవాడినన్నాను. ఎందుకూ పనికిరావన్నాను. నీవంటి బీదవాడికి భార్యనవటం యిష్టం లేదన్నాను. ధనవంతుడ్ని పెళ్ళాడుతాను. కారు, బంగళా, నౌకరు కావలసినంత డబ్బు, ఖరీదైన జీవితం యివే కావాలి. ప్రేమ కొరుక్కు తినలేం



రేఖా అండు మురళీవారి "కథానాయిక మొల్ల"లో పద్మనాభం, వాణిశ్రీ, గణేష్, హనుమంతరావు

అది మగల్ని బీదగా చేస్తుంది. అది నాకొద్దు. నిన్ను ప్రేమించలేను. నన్ను క్షమించంటూ నీ నిష్కల్మష ప్రేమని త్రోసిపుచ్చి హృదయాన్ని గాయపర్చి ధనవంతుడ్ని వివాహం చేసుకున్నాను.'

'సుశీలా! ఎందుకవన్నీ యిప్పుడు...'

'లేదు, నీతోగాక ఎవరితో చెప్పను. నీవు నా ఆత్మీయుడవు.'

'పొరపాటుసుశీ! నేను బీదవాడ్ని, నీ ఆత్మీయులందరూ ధనవంతులు...'

'చచ్చిన పాము నింకా ఎందుకు చంపుతావ్ అమర్!' అంటూ విలపించ సాగింది. కళ్లు తుడుచుకుని చెప్ప సాగింది.

'నాభర్త అందగాడని, ధనవంతుడని, బుద్ధిమంతుడని ఎంతో గర్వించాను; ఆనందించాను. నా అంత అదృష్టవంతులెవరూ లేరని పొంగి పోయాను. కానీ శోభనం నాటిరాత్రీ నా ఆనందం, గర్వం అన్నీ తుడుచుకుపోయాయి. నా మనస్సంతా విషాదం నిండి పోయింది. ఊహా సౌధాలు నేలకూలాయి. ఆయన .. త్రాగుబోతు. జూదరి... వేశ్యాలోలుడు. ఏం చెప్పను. నేను అడిగినవాటికి...'నేను వ్యసనపరుడ్ని. ఆస్తివుంది. కాబట్టి గౌరవ భార్యకావాలి. అందుకే నిన్ను పెళ్ళిచేసుకున్నాను. అంతే!'అంటూ నిద్రపోయారు. అంతే! అప్పటి నుండి యిప్పటివరకు కన్యగానే వున్నాను. ఆయన క్లబ్బు, జూదం, త్రాగుడు, వేశ్యలు. ఆనాడు నిన్ను హేళన చేసాను. బీదవాడవని తిరస్కరించాను. ప్రేమించే హృదయాన్ని ఆత్మీయతనూ పోగొట్టుకున్నాను. ధనవంతులకంటే బీదవారే ఉన్నతులు. అనుభవంలో కాని తెల్సింది కాదు, అమర్! నేను నీదాన్ని ఈ అందం, యవ్వనం నీవి. నీ యిష్టం. ఐలవ్ యూ! అంటూ నిలుచుంది. వరుసగా తన వలపులన్నీ తెల్పుకుని నిల్చుంది. ఆమె యవ్వనం మిసమిసలాడుతుంది. నలగని పువ్వులా వుంది. రబ్బరు బంతుల్లాంటి.....అందమైన పొట్టి నునుపైన, బలమైన తొడలు. ఎటువంటి వార్నయినా నీచుల్ని చేసి పాపపు పనికి వుసిగొల్పక మానదా శరీరం.


Form IV (Rule 8)

## STATEMENT ABOUT OWNERSHIP OF "KATHANJALI" (Telugu)

**As Prescribed In the Registration ef Newspapers (Central Rules, 1965)**

| | | | |
|---|---|---|---|
| 1. | Place of Publication | ... | 6-B, Murugesa Mudali Street, Madras-1 |
| 2. | Periodicity | .... | Monthly |
| 3. | Printer's Name | .... | R. Bakthavachalu<br>Bharathmatha Press |
| | Nationality | | Indian |
| | Address | | 39, Anderson St., Madras 1. |
| 4. | Publisher's Name | ... | A, N. Raghavachar |
| | Nationality | .... | Indian |
| | Address | ... | 6-B, Murugesa Mudali Street, Madras-1 |
| 5. | Editor's Name | ... | A, N. Raghavachar |
| | Nationality | .... | Indian |
| | Address | .... | 6-B, Murugesa Mudali Street, Madras-1 |
| 6. | Name and address of individuals who own the Newspaper and partners or shareholders holding more than one percent of the total capital. | | A. N. RAGHAVACHAR<br>(Sole Proprietor) |

I, A. N. Raghavachar hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

A. N. RAGHAVACHAR
*Signature of Puplisher*

Dated 1—4—70

అమర్ అటునుండి దృష్టిమరల్చి 'సుశీ!-చీరె ధరించు!' అన్నాడు.

సుశీల చీరె ధరించింది. తనకు తానై కోరి నిల్చుంటే అతనిలో ఎటువంటి చలనం లేదు అందుకు తనలో తానే సిగ్గుపడింది.

'సుశీ! నీపేరు సుశీల! దాన్ని కళంక పర్చకు. సుశీలగానే వుండు. నీమీద నాకే ఆశాలేదు. ఆనాడు నన్ను తిరస్కరించావ్, బాధపడ్డాను. అంతే!'

'నన్ను క్షమించు అమర్! ఆనాడు గ్రుడ్డిగా నిర్ణోదులునున్నాను. ఈనాడు నాకు నువ్వుకావాలి. నువ్వులేనిదే బ్రతుకలేను. నా ఆస్తి తీసుకో! ఏది కావాలంటే అది తీసుకో! కాని నన్ను మాత్రం నీదాన్ని చేసుకో!'

'పొరపాటు! నన్ను తిరస్కరించిం దగ్గర్నుండీ నీవు నాకొక సోదరివి. నీమీద సోదరప్రేమ తప్ప మరొకటి లేదు. అపార్థం చేసుకోకు. ఆలోచించు. అగ్నిసాక్షిగా పెళ్ళాడిన భర్తతోటిదే నీకు లోకం. కష్టమైనా సుఖమైనా అతనే నీ జీవితం. అంతే కానీ తొందరపడి కాలు జారకు, నామీద ప్రేమ వుందన్నావు. కానీ నీలో అది నాకెక్కడా కన్పించలేదు. కాయమే ప్రస్ఫుటమవుతుంది. నేను నీ సోదరునిగా చెప్తున్నాను. నా మాట మన్నించు, అర్థం చేసుకో అంతే, వస్తాను!' అంటూ లేచి బైటకు వెళ్ళిపోయాడు.

'అమర్!' అంటూ ఆక్రోశించింది సుశీల హృదయం.

'ఆనాడు తెలివితక్కువగా పోగొట్టుకున్నాను. ప్రేమ విలువ తెలియక నిరసనగా మాట్లాడాను. ప్రేమించిన హృదయాన్ని దూరం జేసుకుని కారు, బంగ్లా, నౌకర్లు, ధనం కావాలని అజ్ఞానంతో కోరుకున్నాను. నాకు కావల్సినవి లభ్యమయ్యాయి. కాని ఏమి లాభం? బంగారు పంజరంలా వుంది నాజీవితం. స్త్రీకి ఏసుఖం కావాలో అదే కరువయింది. ఆస్తి, అందం, యవ్వనం అన్నీ వున్నాయి. ఎందుకు? దేనికోసం? ఎవరికోసం?...ఆనాడు నువ్వు నన్ను కోరావ్. నేను తిరస్కరించాను. ఈనాడు నేను కోరితే?...నువ్వు తిరస్కరించావ్. నీతులు చెప్పి తప్పుకున్నావ్. కట్టుకున్న భర్తను, కావాలనుకున్న ప్రియుడ్ని, మనశ్శాంతిని పోగొట్టుకున్నాను. నాకు చివరకు మిగిలిందేమిటి?' అంటూ కన్నీరు కార్చసాగింది.

'ఆ! సమాధానం దొరికింది అమర్! చివరకు అన్నీ పోగొట్టుకుని ఆ వేదనతో విలపిస్తున్న నాకు కన్నీరే మిగిలింది! అవును జరగవలసిన శాస్తి జరిగింది.' అంటూ విలపించసాగింది అందం, యవ్వనం, ఆస్తివున్న సుశీల.

# రచయితలకు మనవి

♦

యథారీతిగా వచ్చే జూన్ నెల 10 వ తేదీన 'కథాంజలి' 32 వ జన్మదిన సంచిక వెలువడుతుందని ప్రకటించడానికి సంతోషిస్తున్నాను. ప్రతి ప్రత్యేక సంచిక ఆకర్షణీయమైన రూపంలో మీయందు సాక్షాత్కరిస్తున్న సంగతి మీకు తెలియనిది కాదు.

పాఠకుల హృదయాలను చూరగొనాలనే ఆకాంక్షతో ఈ జన్మదిన సంచికను మరొక నూతన పద్ధతిలో సర్వాంగ సుందరంగా బయటికి తీసుకుని రాదలచాను. దీనికి సంబంధించిన పని కూడా ప్రారంభ మయింది.

నా ప్రయత్నానికి అమూల్యమయిన రచయితల ప్రోత్సాహం ఆవశ్యం కావలసి ఉంటుందని నేను యిక్కడ వేరే చెప్పనక్కర్లేదు. చక్కని కథలతోపాటు, రాజకీయ, ఆర్థిక, సాంఘిక, చారిత్రక విషయాలమీద వైజ్ఞానిక కాంతులను ప్రసరించే వ్యాసాలను క్లుప్తంగా వ్రాసి రచయితలు 30-4-70 తేది లోపల అందజేయాలని మనవి. ఏ పరిస్థితుల లోను ఈ వ్యాసాలు అచ్చులో మూడు పుటలకు మించకూడదు.

జన్మదిన సంచిక పని ప్రారంభమయిందని మరొకసారి రచయితలకు మనవి చేస్తున్నాను. వెంటనే వారు తమ వ్యాసాలను పంపి 'కథాంజలి' యొక్క ముందడుగు దోహదం చేయాలని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఎ. ఎన్. రాఘవాచారి,

సంపాదకుడు.